- ఫలించిన చర్చలు
- కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల సమ్మె విరమణ
- వాళ్ళు మన పిల్లలే :ముఖ్యమంత్రి కెసిఆర్
- ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశంతో చర్చలకు ఆహ్వానించిన మంత్రి జగదీష్ రెడ్డి,సి యం డి ప్రభాకర్ రావు లు

గత వారం రోజులుగా విద్యుత్ కార్మికులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ, మిగతా ఉద్యోగులతో పాటు పే స్కేల్ అమలు చెయ్యాలని తదితర డిమాండ్ లతో సమ్మె చేస్తున్న విషయం విదితమే. అయితే సమ్మెలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కాకుండా ఇతరులు సమ్మె పిలుపు నిచ్చినప్పటికి, విద్యుత్ శాఖ సాధించిన విజయంలో కార్మికులందరి పాత్ర ఉందని, వారి డిమాండ్ కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేక మైనప్పటికీ , వారి కోరిక అసంమంజసమైనదన్న అభిప్రాయం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కెసిఆర్ సానుభూతితో అలోచించి చేసిన సూచనమేరకు, స్వయంగా రంగంలోకి దిగిన విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి , ట్రాన్స్కో &జెన్కో సి యం డి ప్రభాకర్ రావు లు వారిని చర్చలకు ఆహ్వానించడంతో పాటు మిగతా గుర్తింపు పొందిన అన్ని సంఘాలను కూడ చర్చలకు పిలిచి కోర్టు ఉత్తర్వుల వల్ల ఉన్న అడ్డంకిని  వివరించి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెను విరమింప చెయ్యడం జరిగింది.

=================================================================